RNI NO :Title-Code :-TELTEL02102

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దినపత్రిక

అనుక్షణం ప్రజలపక్షం...




బయోపిక్‌లో సాయిపల్లవి..!

WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త దిన పత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా, మండల, కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను.

ఎడిటర్ : బిర్రు కరుణాకర్

Cell: 9701249103

ప్రచురణ : హైదరాబాద్, శుక్రవారం 16-2 -2024 సంపుటి :01 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ సంచిక : 145 పేజీలు : 4 వెల : 5-00




## సందేశ్‌ఖలీ అల్లర్లకు ఆర్ఎస్ఎస్ కారణం

సందేశ్‌ఖలీపై టీఎంసీ చీఫ్, సీఎం మమతా బెనర్జీ




## వీసా, మాస్టర్ కార్డ్స్‌కు ఎదురుదెబ్బ!

లావాదేవీలపై ఆర్బీఐ ఆంక్షలు

# బడ్జెట్‌పై చర్చకు

## ఆర్థికమంత్రి భట్టి సమాధానం

- నీటిపారుదలపై శ్వేతపత్రం!
- నేడు శాసనసభలో ప్రభుత్వం విడుదల చేసే అవకాశం
- కులగణన తీర్మానం ప్రవేశపెట్టనున్న మంత్రి పొన్నం ప్రభాకర్
- ద్రవ్య వినిమయ బిల్లుకు శాసనసభ ఆమోదం
- 2024-25కు రూ.2,75,891 కోట్ల బడ్జెట్‌కు, 4 నెలల కాలానికి రూ.78,911.23 కోట్ల బిల్లుకు ఓకే
- బడ్జెట్‌పై చర్చకు ఆర్థికమంత్రి భట్టి సమాధానం
- రాష్ట్రంలో అవసరమైతే 5 లక్షల ఇళ్లు నిర్మించేందుకు ప్రభుత్వం సిద్ధం
- ఆరు గ్యారంటీల దరఖాస్తులకు అనుగుణంగా నిధుల కేటాయింపు
- బడ్జెట్‌కు ఆమోదం తర్వాత మండలి నిరవధిక వాయిదా



హైదరాబాద్:జర్నలిస్ట్ వార్త, రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం శాసనసభలో నీటిపారుదల రంగంపై శ్వేతపత్రం విడుదల చేసే అవకాశమున్నట్టు సమాచా రం. నీటిపారుదలపై శ్వేతప త్రం విడుదల చేస్తామని ప్రభుత్వం కొద్దికాలంగా చెబుతోంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా ఈ మేరకు ప్రకటన చేశారు. ఈ నేపథ్యంలో శుక్రవారమే దీనిని విడుదల చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. గత పదేళ్లలో సాగు నీళ్లివ్వడానికి కాకుండా కేవలం కాంట్రాక్టర్లకు పనులు అప్పగించడం కోసమే ప్రాజెక్టులు చేపట్టారని ప్రభుత్వం ఆరోపిస్తోంది.

# నౌకాదళ మాజీ అధికారుల విడుదల వేళ..

## ఖతార్ పాలకుడితో ప్రధాని మోదీ భేటీ



జర్నలిస్ట్ వార్త,దోహా: భారత్–ఖతార్‌ల మధ్య సంబం ధాలు దృఢంగా మారుతున్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఆ దేశ పాలకుడు షేక్ తమిమ్ బిన్ హమద్ అల్‌థానీతో గురువారం సమావేశమయ్యారు. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా నేతలు విస్తృత చర్చలు జరిపినట్లు భారత విదేశాంగశాఖ వెల్లడించింది. గూఢచర్యం ఆరోపణలపై అరెస్టయిన 8 మంది భారత నౌకాదళ మాజీ అధికారులను ఖతార్ ప్రభుత్వం విడుదల చేసిన వేళ ఈ భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది.

“ఇరు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు, ఇంధనం, అంతరిక్షం.. తదితర రంగాలతోపాటు సాంస్కృతిక, ప్రజాసంబంధాలను మరింత పెంపొందించడంపై నేతలు చర్చించారు. ప్రాంతీయ, ప్రపంచ సమస్యలపై అభిప్రాయాలను పంచుకున్నారు. ప్రవాస భారతీయుల సంక్షేమం కోసం అవసరమైన చర్యలు తీసుకుంటున్న ఖతార్ పాలకుడికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధన్యవాదాలు తెలిపారు” అని భారత విదేశాంగశాఖ వెల్లడించింది. ఖతార్ జైల్లో మగ్గుతున్న నౌకాదళ మాజీ అధికారుల విడుదలరెండు రోజుల యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) పర్యటన అనంతరం దోహాకు చేరుకున్న ప్రధాని మోదీకి ఖతార్ విదేశాంగ సహాయ మంత్రి సుల్తాన్ బిన్ సాద్ అల్ మురైఖీ స్వాగతం పలికారు. తొలుత ఖతార్ ప్రధాని షేక్ మహమ్మద్ బిన్ అబ్దుల్‌రహ్మాన్ బిన్ జాసిమ్ అల్‌థానీతో సమావేశమయ్యారు. ఇక్కడి ప్రవాస భారతీయులనూ పలకరించారు. ఈ దేశంలో ప్రధాని మోదీకిది రెండో పర్యటన. చివరిసారి 2016




## పెద్దలకు నమస్కారాలు, పిల్లలకు ప్రేమాభినందనలు

- రాయ్‌బరేలీతో మా కుటుంబ బంధాన్ని మాటల్లో చెప్పలేను
- మీరంతా నన్ను మీ మనిషిగా అక్కున చేర్చుకున్నారు
- రాయబరేలీ వాసులకు సోనియా గాంధీ లేఖ

# 70 రోజుల్లో 23 వేల ఉద్యోగాలు



హైదరాబాద్, ఫిబ్రవరి 15 ,జర్నలిస్ట్ వార్త, ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. 30 లక్షల మంది నిరుద్యోగులకు ఇచ్చిన మాట ప్రకారం తమ హయాంలో ఉద్యోగాలు కల్పిస్తామని పునరుద్ఘాటించారు.

యూపీఎస్సీ తరహాలో త్వరలోనే టీఎస్‌పీఎస్సీ ద్వారా గ్రూప్–1 పరీక్షలు నిర్వహిస్తామని చెప్పారు. మూతపడిన సింగిల్ టీచర్ స్కూళ్లను మళ్లీ తెరిపించేందుకు మెగా డీఎస్సీ వేస్తామని ప్రకటించారు. తెలంగాణలోని అన్ని నియోజకవర్గాల్లో ప్రత్యేకంగా ‘గురుకుల కాంప్లెక్స్’లు నిర్మిస్తామని సీఎం రేవంత్ వెల్లడించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల విద్యార్థులు వాటిల్లోనే కలిసి చదువుకుంటారని తెలిపారు. సుమారు 20 ఎకరాల్లో ఒకే ప్రాంగణంలో నాలుగు గురుకులాలను నిర్మిస్తామని, ఇందుకు అన్ని నియోజకవర్గాల్లో స్థలాలను ఎంపిక చేయాలని వేదిక మీద నుంచి సీఎస్ శాంతికుమారికి ఆదేశాలు జారీ చేశారు. ఇట్లాంటి కాంప్లెక్స్‌లను పైలట్ ప్రాజెక్టుగా తొలుత కొడంగల్‌లో నిర్మిస్తామని చెప్పారు. గత ప్రభుత్వం విద్యపై 6శాతం మాత్రమే నిధులు ఖర్చు చేస్తే తాము 10–12 శాతం ఖర్చు చేస్తామని హామీ ఇచ్చారు.

## తండాల్లో బీటీ

# రోడ్లు నిర్మిస్తాం



- తండాల్లో , గూడెలాల్లో పాఠశాలలను ప్రారంభిస్తాం
- సేవాలాల్ జయంతి ఉత్సవాలకు రూ. 2 కోట్లు
- ఉన్నతమైన ఉద్యోగాలు పొందుతున్న బంజారాలు
- బంజారాలను ఎస్టీల్లో ఇందిరా గాంధీ చేర్చారు
- సేవాలాల్ జయంతి ఉత్సవాలల్లో సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,ఫిబ్రవరి14 జర్నలిస్ట్ వార్త,** హైదరాబాద్ లో సేవాలాల్ జయంతి ఉత్సవాలకు సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సేవాలాల్ విగ్రహానికి పూలమాలుల వేశారు. ఆయనకు నివాళులు అర్పించారు. బంజారాలను ఎస్టీల్లో నాటి ప్రధాని ఇందిరా గాంధీ చేర్చారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. అందువల్లే సివిల్ సర్వీసుసహా అనేక ఉన్నతమైన ఉద్యోగాలు పొందారని తెలిపారు. ఆదివాసీలు తెలంగాణలో ఉద్యమంలో చురగ్గా పాల్గొన్నారు. సీతక్కకు మంత్రి పదవి ఇచ్చి గౌరవించామని చెప్పారు. సంత్ సేవాలాల్ జయంతి రోజు ఆప్షనల్ హాలీడే ఇచ్చామన్నారు. సేవాలాల్ జయంతి ఉత్సవాలకు రూ. 2 కోట్లు ఇస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తండాల్లో సింగిల్ టీచర్ పాఠశాలలను మూసివేసిందని విమర్శించారు. అన్ని తండాల్లో , గూడెలాల్లో పాఠశాలలను ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. అన్ని తండాల్లో బీటీ రోడ్లు నిర్మిస్తామని తెలిపారు. బంజారాల ఆరాధ్యదైవం సంత్ శ్రీసేవాలాల్ మహరాజ్. నాగరిక సమాజానికి దూరంగా అటవీ ప్రాంతాల్లో జీవిస్తున్న గిరిజనులకు దిశానిర్దేశం చేసిన మహనీయుడు. బంజారాల ఆలోచన, జీవన విధానంలో మార్పులు తీసుకొచ్చారాయన. సాంఘిక సమానత్వం కావాలని ఆకాంక్షించారు. బంజారాలు ఆర్థికంగా ఎదగాలని కోరుకున్నారు. కర్ణాటకలోని శివమొగ్గ జిల్లాలోని గడ్డమాంగలూరు గ్రామానికి చెందిన రామావత్ భీమా నాయక్, ధర్మిణి దంపతుల తొలిసంతానం సంత్ సేవాలాల్ మహరాజ్. ఆయన 1739 ఫిబ్రవరి 15న అనంతపురం జిల్లా గుత్తి బళ్లారిలోని గుత్తి రాంజీనాయక్ తండాలో జన్మించారు. సేవాలాల్ చిన్నతనం నుంచి భక్తి భవాలు కలిగి ఉన్నారు. గిరిజనులను ఏకం చేసేందుకు జాతి సన్మార్గంలో పయనించేలా ఆధ్యాత్మిక ప్రచారం నిర్వహించారు. సేవాలాల్ మహరాజ్ మహిమలను నవాబ్ ఉస్మాన్ పాషా నమ్మారట. అందుకే హైదరాబాద్ లో కొంత ప్రాంతాన్ని ఇచ్చారని అంటారు. అదే నేటి బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ అని చెబుతుంటారు. అలా బోధనలు చేస్తూ సేవాలాల్ మహరాజ్ మహారాష్ట్రలోని రాయగాడ్ జిల్లాలో సమాధి అయ్యారు. సేవాలాల్ మహరాజ్ సమాధి రాయగాడ్ బంజారాల పుణ్యక్షేత్రంగా పేరుపొందింది.

ఐదేళ్లు అధికారాన్ని ఇస్తే


## ఏం చేశారు

- ఇన్నాళ్లు మీరు గుడ్డి గుర్రాలకు పళ్లు తోమారా?
- ఐదేళ్లలో అప్పులాంధ్రప్రదేశ్ గా మార్చారు
- ఏపీ కాంగ్రెస్ పీసీసీ ఛీఫ్ వైఎస్ షర్మిల



# పెద్దలకు నమస్కారాలు, పిల్లలకు ప్రేమాభినందనలు

రాయబరేలీ,ఫిబ్రవరి14 కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు, ఎంపీ సోనియా గాంధీ తన నియోజక వర్గమైన రాయబరేలీ వాసులకుఒక లేఖ రాశారు. నేడు రాజ్యసభకు నామినేషన్ దాఖలు చేసిన సోనియా.. ఇన్నాళ్లుగా తమ కుటుంబాన్ని ఆదరించిన రాయబరేలీ వాసులను ఉద్దేశిస్తూ రాసిన ఆ లేఖ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ' పెద్దలకు నమస్కారాలు, పిల్లలకు ప్రేమాభినందనలు. రాయ్‌బరేలీతో మా కుటుంబానికి ఉన్న బంధాన్ని మాటల్లో చెప్పలేను. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో మీరు మా మామగారైన ఫిరోజ్ గాంధీని మీ ప్రతినిధిగా లోక్‌సభకు పంపారు. ఆ తర్వాత మా అత్తయ్య ఇందిరా గాంధీనీ మీరు మీ ప్రతినిధిగా ఎన్నుకున్నారు. ఊహించని పరిస్థితిలో నా అత్తగారిని, నా జీవిత భాగస్వామిని కోల్పోయిన తరువాత నేను రాయబరేలీ రావాల్సివచ్చింది. ఆ కష్టకాలంలో మీరంతా నన్ను మీ మనిషిగా అక్కున చేర్చుకున్నారు.
నన్ను రెండు సార్లు మీ ప్రతినిధిగా ఎంచుకుని లోక్‌సభకు పంపారు. నేను ఈ రోజు ఈ స్థితిలో ఉండటానికి రాయబరేలీ వాసులైన మీరే కారణం. ఈ కాలంలో నేను నా వంతుగా మీరు నామీద పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు ప్రయత్నించాను. పెరుగుతున్న నా వయసు, ప్రస్తుత నా ఆరోగ్య పరిస్థితి కారణంగా నేను వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పోటీ నుంచి తప్పుకొంటున్నాను. ఈ విషయం నాకు బాధ కలిగించినా.. నా మనసు మీతోనే ఉంటుంది. ఇప్పటివరకు అనేక విధాలుగా మా కుటుంబానికి అండగా నిలిచిన మీరంతా రాబోయే రోజుల్లోనూ ఇదే రీతిన మాకు అండగా నిలుస్తారని నాకు తెలుసు. త్వరలోనే వచ్చి మిమ్మల్ని తప్పక కలుస్తాను' అని ఆ లేఖలో పేర్కొన్నారు.
ప్రస్తుతం సోనియా ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ రాయబరేలీ నుంచి వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఆమె కుమార్తె, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీ పోటీ చేయనున్నట్లు సమాచారం. ఒకవేళ ఇదే నిజమైతే ప్రియాంక గాంధీ తొలిసారి పోటీ చేయనున్న స్థానంగా రాయబరేలీ నిలవనుంది. ఆది నుంచి గాంధీ కుటుంబానికి పట్టున్న ఈ స్థానం నుంచే ప్రియాంకా గాంధీ పోటీ చేయాలని కాంగ్రెస్ నేతలు సూచిస్తున్నారు. 2019 ఎన్నికల్లో దేశవ్యాప్తంగా మోదీ హవా నడిచినా, యూపీలో అది మరింత ప్రబలంగా కనిపించినా.. రాయబరేలీలో మాత్రం సోనియా గెలిచి సత్తా చాటారు. ఎంపీగా సోనియా గాంధీ రాయబరేలీని పారిశ్రామికంగా పరుగులెత్తించారు. కపుర్తల, పెరంబూర్‌లలో ఉన్న రైలు పెట్టెల తయారీ కర్మాగారాలకు అదనంగా%ఆ% మూడవ అధునాతన కర్మాగారాన్ని రాయ్‌బరేలీలో నిర్మింపజేశారు. ఇదిగాక.. ఎన్టీపీసీ, ఎయిమ్స్, నిఫ్ట్?, నైపర్, బిర్లా సిమెంట్స్, రాయ్‌బరేలీ టెక్స్‌టైల్ మిల్లు,
స్పిన్నింగ్ మిల్లు వంటి అనేక ప్రభుత్వ, ప్రైవేటు పరిశ్రమలు, సంస్థలను ఏర్పాటు చేయడంతో ఆమెను రాయబరేలీ వాసులు గుండెల్లో పెట్టుకుంటూ వచ్చారు. 1952లో ఫిరోజ్‌గాంధీ, 1967, 1971 లో ఇందిరాగాంధీ ఇక్కడి నుంచి ఎన్నికయ్యారు. 1977లో ఇందిరా గాంధీ.. రాజ్ నారాయణ్



యాదవ్ చేతిలో పరాజయం పాలైనా 1991 ఎన్నికల వరకు కాంగ్రెస్ అభ్యర్థులు ఈ సీటును నిలబెట్టుకుంటూ వచ్చారు. ఈ స్థానంలో 1996, 1998 ఎన్నికల్లో మాత్రమే ఈ స్థానంలో భాజపా గెలిచింది. 2004 నుంచి నేటి వరకు సోనియా గాంధీ ఈ స్థానాన్ని నిలబెట్టుకుంటూనే వచ్చారు.

# ఎన్నికల బాండ్లపై సుప్రీం తీర్పుపై కాంగ్రెస్ హర్షం





న్యూఢిల్లీ,ఫిబ్రవరి14: రాజకీయ పార్టీలకు నిధులు సమకూర్చేందుకు తీసుకొచ్చిన ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధమంటూ సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. ఈ తీర్పుపై కాంగ్రెస్ పార్టీ హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం, ఈసీ తీరుపై విమర్శించింది. ఈ విమర్శలకు రాహుల్ గాంధీ స్పందించారు. ఎన్నికల బాండ్లను మోదీ సర్కారు కమీషన్లకు మాధ్యమంగా మార్చేసిందని ఆయన అన్నారు. ఇది ఈ రోజు కోర్టులో రుజువైందన్నారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ట్విటర్‌లో స్పందిస్తూ.. మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ ఎన్నికల బాండ్ల పథకం.. రాజ్యాంగాన్ని ఉల్లంఘించడమే కాకుండ, పార్లమెంట్ ఆమోదించిన రెండు చట్టాలను కూడా ఉల్లంఘించిందని సుప్రీంకోర్టు స్పష్టం చేసిందన్నారు. నోట్ల కంటే ఓట్లకే ఎక్కువ శక్తి ఉంటుంది అనే వాస్తవాన్ని ఈ తీర్పు బలపర్చిందన్నారు. దీన్ని కాంగ్రెస్ పార్టీ స్వాగతిస్తుందన్నారు.చందాలిచ్చే దాతలకు ప్రత్యేక అధికారాలు కల్పిస్తు.. మోదీ ప్రభుత్వం అన్నదాతలకు పదే పదే అన్యాయం చేస్తోందని దుయ్యబట్టారు. ఓటింగ్ ప్రక్రియ పారదర్శకంగా జరుగుతుంది నిజమైతే.. రాజకీయ పార్టీలతో సమావేశమయ్యే విషయంలో ఈసీ ఎందుకింత మొండితనంగా వ్యవహరిస్తుందని ఆయన ప్రశ్నించారు. వీవీప్యాట్ల సమస్యలపై రాజకీయ పార్టీలతో ఈసీ ఎందుకు సమావేశం కావడం లేదు అన్నారు. ఈ అంశాన్ని కూడా సుప్రీంకోర్టు పరిగణనలోకి తీసుకుంటుందని విశ్వాసిస్తునట్లు తెలిపారు.సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులో ఎన్నికల బాండ్ల పథకం సమాచార హక్కు, ఆదాయపు పన్ను చట్టాలను ఉల్లంఘిస్తోందని పేర్కొంది. దీంతో ఇది క్విడ్ ప్రోకోకు దారితీసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. ఈ పథకం రాజ్యాంగ విరుద్ధమని, వెంటనే ఎన్నికల బాండ్ల జారీని ఎస్‌బీఐ నిలిపివేయాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారి చేసింది.

# సందేశ్‌ఖలీ అల్లర్లకు ఆర్‌ఎస్‌ఎస్ కారణం

సందేశ్‌ఖలీ,ఫిబ్రవరి14 సందేశ్‌ఖలీపై టీఎంసీ చీఫ్, సీఎం మమతా బెనర్జీ స్పందించారు. ఆ ప్రాంతంలో అశాంతికి ఆర్‌ఎస్‌ఎస్ కారణమని దుయ్యబట్టారు. బీజేపీ లక్ష్యం కేవలం టీఎంసీ లీడర్లే అని అన్నారు. ఈ కేసులో నిందితులుగా తేలితే తమ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని చెప్పారు. నేను ఎవరికీ అన్యాయం జరగనివ్వనని ఆమె అన్నారు. సందేశ్‌ఖలీకి తమ ప్రభుత్వం మహిళా కమిషన్‌ని పంపిందని, పోలీసు బృందాన్ని ఏర్పాటు చేశామని, 17 మందిని అరెస్ట్ చేసినట్లు ఆమె వెల్లడించారు. షేక్ షాజహాన్ అకృత్యాలకు నిరసనగా వరసగా ఏడో రోజు సందేశ్‌ఖలీలో ఆందోళనలు మిన్నంటాయి. బుధవారం బీజేపీ చీఫ్ మజుందార్ మహిళలకు సంఘీభావం ప్రకటించారు. ఈ నేపథ్యంలో పోలీసులకు, బీజేపీ కార్యకర్తలకు మధ్య తీవ్ర తోపులాటలో ఆయనకు గాయాలయ్యాయి. షాజహాన్, అతని అనుచరులు బలవంతగా ప్రజల భూముల్ని స్వాధీనం చేసుకుని, మహిళలను లైంగికంగా వేధించారని ఆరోపించారు. రేషన్ కుంభకోణంలో ఈడీ దర్యాప్తు సందర్భంగా అధికారులపై జనవరి 5న షేక్ షాజహాన్ అతని గుండాలు దాడులకు పాల్పడ్డారు. ఈ ఘటన తర్వాత నుంచి అతను పరారీలో ఉన్నాడు. బంగ్లాదేశ్ పారిపోయాడని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇతనికి రాష్ట్రంలోని టీఎంసీ ప్రభుత్వం, సీఎం మమతా మద్దతు ఇస్తోందని బీజేపీ ఆరోపించారు. ఇదిలా ఉంటే, పశ్చిమ బెంగాల్ సందేశ్‌ఖలీ అట్టుడుకుతోంది. తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) నేత షేక్ షాజహాన్, అతని అనుచరులు చేసిన అఘాయిత్యాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. మహిళలపై అత్యాచారాలకు పాల్పడిన వీరిపై అక్కడి మహిళలు చీపుళు ,, కర్రలతో ఎదురుతిరిగారు. దీంతో ఒక్కసారిగా ఈ చిన్న గ్రామం జాతీయ వార్తల్లో ప్రధానాంశంగా మారింది. మహిళలు, యువకులు చేస్తున్న ఈ ఆందోళనలకు ప్రధాన ప్రతిపక్షం బీజేపీ మద్దతు ఇచ్చింది. బీజేపీ చీఫ్ మజుందార్, ఇతర నేతలు టీఎంసీ గుండాలను అరెస్ట్ యాలని డిమాండ్ చేస్తూ ఆందోళనల్లో పాల్గొంటున్నారు.

# ట్రాక్టర్లు, ట్రాలీలతో దిల్లీకా..?

## రైతుల ఆందోళనపై హరియాణా సీఎం



చండీగఢ్: కేంద్రం తమ డిమాండ్లను ఆమోదించాలని 'దిల్లీ చలో' నిరసన కార్యక్రమం కోసం రైతులు అనుసరిస్తున్న విధానంపై హరియాణా ముఖ్యమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ( అభ్యంతరం వ్యక్తంచేశారుసైన్యం తరహాలో దేశ రాజధానిలోకి వెళ్లాలని భావించడం సరైన చర్య కాదని హితవు పలికారు."వాళ్లు దిల్లీ వెళ్లడంపై మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. ప్రజలు దేశ రాజధానికి వెళ్లడం రాజ్యాంగం కల్పించిన హక్కు. అందుకు రైళ్లు, బస్సులు, సొంత వాహనాల్లో ప్రయాణించవచ్చు. ట్రాక్టర్లు, ట్రాలీల్లో ఏడాదికి సరిపడా ఆహార పదార్థాలతో రావడం వెనక ఉద్దేశం ఏంటి? వారి కారణంగా సామాన్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వ్యాపారాలు దెబ్బతింటాయని ఎంతోమంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏ లక్ష్యంతో చేస్తున్నామనే విషయాన్ని రైతులు ఆలోచించాలి" అని ఖట్టర్ వ్యాఖ్యానించారు.

**రైళ్ల రద్దు.. దారి మళ్లింపు**

'దిల్లీ చలో'కు మద్దతుగా పంజాబ్‌లో రైలు పట్టాలపై కూర్చుని రైతులు నిరసన తెలిపారు. దీంతో రెండు రైళ్లను రద్దు చేసి, మరో ఆరింటిని దారి మళ్లించినట్లు అంబాలా రైల్వే డివిజన్ సీనియర్ మేనేజర్ నవీన్ కుమార్ తెలిపారు. మరోవైపు టోల్‌ప్లాజాల వద్ద కూడా రైతులు ఆందోళన చేపట్టారు. సాయంత్రం ఐదు గంటలకు కేంద్ర మంత్రుల కమిటీ రైతు సంఘాల నాయకులతో చండీగఢ్‌లో చర్చలు జరపనుంది.

# ఐదేళ్లు అధికారాన్ని ఇస్తే ఏం చేశారు

అమరావతి,ఫిబ్రవరి14 ఏపీలో రాజధాని అంశంపై విపక్షాలు భగ్గమంటున్నాయి. మరో మూడు నెలల్లో ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల జరగనున్నాయి. ఈ తరుణంలో రాజధాని వ్యవహారం తీవ్ర చర్చగా మారింది. విపక్షాలకు ఈ రాజధాని వ్యవహారం టార్గెట్‌గ మారింది. అందుకు ప్రత్యామ్నాయంగ వైసీపీ ప్రభుత్వం విశాఖ రాజధాని కట్టుకునే వరకూ హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిగా కొనసాగించాలని కోరారు. ఈ ప్రత్యామ్నాయం విపక్షాలకు మరో అస్త్రంగా మారింతోంది. దీనిపై ప్రతిపక్షాలు ఇప్పటికే తీవ్రంగా స్పందించాయి. ఈ నేపథ్యంలో ఏపీ కాంగ్రెస్ పీసీసీ ఛీఫ్ వైఎస్ షర్మిల కూడా విమర్శంచారు. ఉమ్మడి రాజధాని హైదరాబాద్ మరో రెండేళ్లు కావాలని అడుగుతున్నారు అంటు ఆమె మండిపడ్డారు. ఇన్నాళ్లు మీరు గుడ్డి గుర్రాలకు పళ్లు తోమారా? అని విమర్శంచారు. కొత్త పరిశ్రమలు రాష్ట్రానికి రాలేదని.. ఉన్నవి కూడా ఉంటాయో, లేదో తెలియని పరిస్థితి ఉందని ఆమె అన్నారు. రూ. 8 లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పులాంధ్రప్రదేశ్ గా మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రధాని మోదీకి మోకరిల్లి రాష్ట్ర ప్రయోజనాలను వైసీపీ ప్రభుత్వం తాకట్టు పెట్టిందని షర్మిల విమర్శించారు. విభజన హామీలపై ఏనాడూ నోరు విప్పలేదని దుయ్యబట్టారు. ప్రజలు మీకు ఐదేళ్లు అధికారాన్ని అందిస్తే.. మీ చేతకాని తనానికి విభజన హామీల్లో ఒక్కటంటే ఒక్క కూడా అమలు కాలేదని దుయ్యబట్టారు. ప్రత్యేక ప్యాకేజీలు లేదు, పోలవరం పూర్తి కాలేదు మరి ఐదేళ్లు ఏం చేశారని అన్న జగన్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కనీసం జలయజ్ఞం పెండింగ్ ప్రాజెక్టులకు కూడా దిక్కులేదని షర్మిల అన్నారు. అమరావతి పేరుతో చంద్రబాబు చూపించింది త్రీడీ గ్రాఫిక్స్ అయితే.. ఇప్పుడు జగన్ మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడుతునారు అన్నారు. పూటకో మాట,రోజుకో వేషం వేసే వైసీపీ నేతల వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే ఉమ్మడి రాజధాని అంశం తెరపైకి తెచ్చరన్నారు. రాజధాని వైఫల్యంతో ఓటమి ఖాయమని తెలిసి ప్రజలను మభ్యపెడుతునారు అన్నారు. జగన్ ప్రభుత్వానికి రాజధానిపై,రాష్ట్ర అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదని షర్మిల పేర్కొన్నారు.

# జగన్ అవినీతిపై సీబీఐ విచారణకు ఆదేశించండి:

## హైకోర్టులో రఘురామ పిటిషన్




అమరావతి: సీఎం జగన్ తన అనుయాయులకు లబ్ధి చేకూర్చేలా నిర్ణయాలు తీసుకున్నారని, దీనిపై సీబీఐ విచారణ జరిపించాలని ఎంపీ రఘురామకృష్ణరాజు దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది.జగన్ అవినీతికి పాల్పడ్డారని, సీబీఐ కేసులో తనతోపాటు ఉన్నవారికి మేలు జరిగేలా వ్యవహరించారని పిటిషనర్ తరపు న్యాయవాది ఉన్నం మురళీధర్ వాదనలు వినిపించారు. పిటిషనర్‌పై క్రిమినల్ కేసులు ఉన్న విషయం చెప్పలేదని ప్రభుత్వం తరఫున ఏజీ వాదనలు వినిపించారు. పిటిషనర్, సీఎంకు మధ్య విభేదాలు ఉన్నాయని, పిల్ వేసేందుకు అనర్హుడని పేర్కొన్నారు. తదుపరి విచారణను న్యాయస్థానం మార్చి 4కి వాయిదా వేసింది.

# వీసా, మాస్టర్ కార్డ్స్‌కు ఎదురుదెబ్బ!

న్యూఢిల్లీ,ఫిబ్రవరి14 నిబంధనలు పాటించి బ్యాంకులు, ఆన్‌లైన్ పేమెంట్ సంస్థలపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొరడా ఝులిపిస్తోంది. రూల్స్ ఉల్లంఘించినందుకు చర్యలు చేపడుతోంది. వాటి లావాదేవీలపై ఆంక్షలు విధిస్తోంది. ఇటీవల పేటీఎంపై ఆంక్షలు విధించగా, ఇప్పుడు మరో చెల్లింపుల సంస్థలకు షాకిచ్చింది. %ఖువ్ఎ%పై చర్య తర్వాత కార్డ్ చెల్లింపు గేట్‌వేలు వీసా, మాస్టర్ కార్డ్, అమెక్స్, డైనర్‌లకు రిజర్వ్ బ్యాంక్ పెద్ద దెబ్బ వేసింది. కమర్షియల్ కార్డులను ఉపయోగించి విక్రేతలకు చెల్లింపులు చేయడాన్ని ఆర్‌బిఐ ఇటీవల నిషేధించింది. అయితే రిజర్వ్ బ్యాంక్ ఈ నిషేధం ఎందుకు విధించిందనే దానిపై స్పష్టమైన సమాచారం రాలేదు. మీడియా నివేదికల ప్రకారం.. కేవైసీ లేని వ్యాపారులకు ఈ కంపెనీల కార్డుల ద్వారా చెల్లింపులు జరుగుతున్నాయని రిజర్వ్ బ్యాంక్ గుర్తించింది. అయితే ఇప్పటికీ కార్డుల ద్వారా చెల్లింపులు జరుగుతున్నాయి. కొన్ని పెద్ద లావాదేవీల్లో మోసం, మనీలాండరింగ్ జరిగినట్లు ఆర్బీఐ అనుమానిస్తోంది. ఇలాంటి ఆరోపణల కారణంగా పేటీఎంపై కూడా బ్యాంక్ చర్యలు తీసుకున్న విషయం తెలిసిందే. మార్చి 1 నుంచి పేటీఎం బ్యాంకు లావాదేవీలు నిలిచిపోతాయి. ప్రస్తుతం యూపీఐ చెల్లింపు ప్లాట్‌ఫారమ్ ఈడీ విచారణను ఎదుర్కొంటోంది. కేవైసీని అనుసరించని చిన్న వ్యాపారులు చేసే లావాదేవీలపై ఆర్బీఐ చర్యలు చేపడుతోంది. దీని తరువాత, కొన్ని ఫిన్‌టెక్‌లు అటువంటి లావాదేవీలను నిలిపివేయడం గురించి ఆలోచించవలసి ఉంటుంది. వాస్తవానికి, %జతీవం, ఖువ్ఎ, చీశీదీతీశీఎవతీ% వంటి యాప్‌లు కస్టమర్‌లు కార్డ్ ద్వారా ఛార్జీని చెల్లించడానికి అనుమతిస్తాయి. సాధారణంగా వ్యాపారాలు నెట్ బ్యాంకింగ్ లేదా %=+ూ% వంటి ఆర్బీఐ నుండి బల్క్ బదిలీ ద్వారా చెల్లింపులు చేస్తాయి. కార్డ్‌ల ద్వారా వ్యాపార విక్రేతలకు చెల్లింపులు చేసే ప్రక్రియను అభివృద్ధి చేసిన ఫిన్‌టెక్, కార్డ్ నెట్‌వర్క్‌లు తప్ప ఈ రంగంలో కార్డ్ చెల్లింపులు సాధారణంగా ఉపయోగించడం ఉండదు. ఫిన్‌టెక్ విక్రేతలు, ఎన్‌క్యాష్, పేమేట్ వంటి సరఫరాదారులు చెల్లింపు వంటి వ్యాపార అవసరాలను దృష్టిలో ఉంచుకుని చెల్లింపు సౌకర్యాలను అందిస్తారు.

# వెనక్కి తగ్గని రైతులు..

## సరిహద్దుల్లో భారీగా మోహరించిన బలగాలు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి14 పంటలకు కనీస మద్దతు ధరపై చట్టం చేయాలని కోరుతూ ఛలో ఢిల్లీ పేరుతో ఆందోళన చేపట్టిన రైతులు వెనక్కి తగ్గడం లేదు. ఈ నేపథ్యంలో కేంద్రంలో మూడో విడత రైతులతో చర్చలు జరుపనుంది. చండీగఢ్‌లో సాయంత్రం ఐదు గంటలకు రైతు సంఘాల నేతలతో కేంద్రమంత్రులు అర్జున్ ముండా, పీయూష్ గోయల్, నిత్యానంద రాయ్ చర్చలు జరుపనున్నారు. మరోవైపు.. కొందరు రైతులు పంజాబ్‌లో రైల్ రోకో చేపట్టారు. పట్టాలపై కూర్చుని రైళ్లను దిగ్బంధించారు. దీంతో పలు రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఛలో ఢిల్లీ కార్యక్రమంలో భాగంగా రైతులు మూడు రోజులుగా ఆందోళనలు చేస్తున్నారు.
ఈ క్రమంలో దేశ రాజధాని ఢిల్లీకి చేరుకునేందుకు రైతులు ప్రయత్నిస్తున్నారు.
పంజాబ్‌లోని పలు ప్రాంతాల నుంచి అక్కడికి రైతులు భారీగా చేరుకుంటున్నారు. జాతీయ రహదారి అంతా ట్రాక్టర్లతో నిండిపోయింది. హర్యానాలోని జింద్ జిల్లా దాతా సింగ్‌వాలా ఖనౌరీ సరిహద్దు వద్ద కూడా రైతులు భారీగా మోహరించి ఉన్నారు. రెండు చోట్లా బారికేడ్లను, ముళ్ల కంచెలను ఏర్పాటు చేశారు. పంజాబ్, హర్యానా సరిహద్దులతో పాటు ఢిల్లీలో భద్రతను కట్టుదిట్టం చేశారు.

# రేణుకా చౌదరి, అనిల్ యాదవ్‌లకు బీఫామ్ ఇచ్చిన రేవంత్ రెడ్డి



హైదరాబాద్,ఫిబ్రవరి14 తెలంగాణ కాంగ్రెస్ నుంచి ఇద్దరు ప్రముఖులు రాజ్యాసభకు వెళుతున్నారు. మాజీ కేంద్రమంత్రి రేణుకాచౌదరి, సికింద్రాబాద్ %ణజజ% అధ్యక్షుడు అనిల్‌కుమార్, ఇవాళ %దీ%-ఫామ్ అందుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి వీరిద్దరికీ లాంఛనంగా బీ-ఫామ్‌లు అందించారు. కాంగ్రెస్‌కు సరిపడా సంఖ్యాబలం ఉండటంతో, రేణుకాచౌదరి-అనిల్ కుమార్ రాజ్యసభకు వెళ్లడం దాదాపు ఖరారు అయినట్లే. పార్టీకి చాలాకాలంగా చేసిన సేవలు, కాంగ్రెస్ ఫైర్ బ్రాండ్‌గా ఉన్న గుర్తింపే రేణుకకు రాజ్యసభ అవకాశం రావడానికి కారణంగా తెలుస్తోంది. ఈసారి ఖమ్మం పార్లమెంట్‌కు పోటీ చేద్దామని రేణుకాచౌదరి అనుకున్నారు. అప్లికేషన్ కూడా పెట్టారు. జాతీయస్థాయిలో గుర్తింపు ఉన్న నేత, కేంద్రమంత్రిగా పనిచేసిన అనుభవం ఉన్న రేణుక విషయంలో ఏం జరుగుతుంది అని అంతా ఆసక్తిగా చూస్తున్న వేళ.. ఆమెను పెద్దల సభకు పంపాలని పార్టీ నిర్ణయించింది. ఇక మరోనేత అనిల్ కుమార్ యాదవ్.. మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ కుమారుడు. ఎంతో కాలంగా అంజన్ కుటుంబానికి కాంగ్రెస్‌తో అనుబంధం ఉంది. యువనేతగా కాంగ్రెస్‌లో గుర్తింపు తెచ్చుకున్నారు అనిల్. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని యువతకు అవకాశం ఇచ్చినట్లు పార్టీ వర్గాలు చెప్తున్నాయి. యాదవ ఓటర్లను ఆకర్షించడమే టార్గెట్‌గా అనిల్‌కు రాజ్యసభ సీటు ఇచ్చింది కాంగ్రెస్ అధిష్టానం. ఇక రాజ్యసభకు రెండోస్సారి వెళుతున్నారు వద్దిరాజు రవిచంద్ర. పార్టీ అధినేత కేసీఆర్, రాజ్యసభ అభ్యర్థి అయిన వద్దిరాజుకు బీ-ఫామ్ అందించారు. బీ-ఫామ్ అందుకున్న వద్దిరాజు రవిచంద్రని- అసెంబ్లీ ప్రాంగణంలో కేటీఆర్, హరీష్‌రావు, కడియం శ్రీహరి తదితరులు అభినందించారు. వద్దిరాజు రవిచంద్ర ప్రముఖ వ్యాపారవేత్త. ఈ ఏడాది ఏప్రిల్ 9వ తేదీన రాజ్యసభ సభ్యుడిగా ఆయన పదవీ కాలం ముగియనుంది. వద్దిరాజు రవిచంద్రకు గాయత్రి రవిగా పిలుస్తారు. ఆయన తెలంగాణ గ్రానైట్ క్వారీ ఓనర్ల అసోసియేషన్ అధ్యక్షుడుగా ఉన్నారు. మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన బలమైన నేత. 2018లో కాంగ్రెస్ నుంచి రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టినా.. 2019లో %దీ=ూ%లో చేరారు. 2022లో రాజ్యసభకు నామినేట్ అయ్యారు. రెండోసారి ఆయనకు ఎంపీగా కొనసాగే అవకాశం వచ్చింది.

# ఆర్టీసీ బస్సుల్లో విపరీతంగా పెరిగిన రద్దీ

## - మహాలక్ష్మి పథకంతో కిక్కిరిసిపోతున్న బస్సులు
## -టీఎస్ ఆర్టీసీలో మెట్రో తరహా సీట్లకు కసరత్తు

హైదరాబాద్,ఫిబ్రవరి14 తెలంగాణలో ఆర్టీసీ బస్సుల్లో రద్దీ విపరీతంగా పెరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన మహాలక్ష్మి పథకంతో బస్సులు ప్రయాణికులతో కిక్కిరిసిపోతున్నాయి. తెలంగాణలో గతంలో రోజూ 11 లక్షల మంది బస్సుల్లో ప్రయాణించేవారు. ప్రస్తుతం ఈ సంఖ్య దాదాపు రెండింతలైంది. 18-20 లక్షల మంది రోజు తెలంగాణలోని ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్నారు. ఉదయం, సాయంత్రం సమయాల్లో రద్దీ చాలా ఎక్కువగా ఉంటోంది. ఆసమయంలో ఉద్యోగుల, విద్యార్థులు ఎక్కువగా ప్రయాణిస్తున్నారు. సోమ, బుధవారం మరింత రద్దీ ఉంటోందని గణాంకలు చెబుతున్నాయి. ఈ పరిస్థితుల్లో బస్సు నిండా సీట్లుంటే ఎక్కువ మంది ప్రయాణించడానికి అవకాశం ఉండటంలేదు.ఆర్టీసీ గ్రేటర్ హైదరాబాద్ జోన్ కొత్త ఆలోచనకు శ్రీకారం చుట్టింది. బస్సుల్లోని కొన్ని సీట్లు తొలగించాలని భావిస్తోంది. దీంతో మరింత మంది ప్రయాణం చేసే అవకాశం ఉంటుందని యోచిస్తోంది. బస్సు మధ్యలో ఉన్న ఆరు సీట్లు తొలగించి మెట్రో రైలు మాదిరి సీటింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని చూస్తున్నారు. అప్పుడు నిలబడి కూడా ఎక్కువ మంది ప్రయాణించడానికి వెసులుబాటుగా ఉంటుందని యోచిస్తున్నారు. ఇప్పటికే ప్రయోగాత్మకంగా కొన్ని రూట్స్‌లో బస్సుల సీటింగ్ మార్చింది. సిటీ బస్సుల్లో ప్రస్తుతం 44 సీట్లున్నాయి. 63 మంది ప్రయాణిస్తే 100 శాతం ఆక్యుపెన్సీ వచ్చేది. మహాలక్ష్మి అమలు తర్వాత మహిళా ప్రయాణికులు బాగా పెరిగారు. కండక్టర్ టికెట్లు జారీ చేయడం కూడా కష్టంగా ఉంది.

# గుండె పోటుకు వయస్సుతో సంబంధం లేదు

జగిత్యాల, ఫిబ్రవరి 15(జర్నలిస్ట్ వార్త): గుండెపోటుకు వయస్సుతో సంబంధం లేని విధంగా ప్రతీ ఒక్కరిని బలి తీసుకుంటోంది. గురువారం స్థానిక సమాచారం మేరకు జగిత్యాల మండలం ధరూర్ గ్రామానికి చెందిన మూడో తరగతి చదువుతున్న బాలుడు హర్షిత్ (9) గుండె పోటుతో మృతి చెందినట్లు తెలిపారు. కుటుంబంతో కలిసి తిరుపతి దైవ దర్శనానికి వెళ్లిన అతను అర్ధరాత్రి తిరిగి తన రూముకి చేరుకున్నాడు. అనంతరం తీవ్ర అస్వస్థతకు గురైన బాలుడిని ఆసుపత్రికి తరలించగా అప్పటికే మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. చిన్న వయసులోనే హర్షిత్ గుండె పోటుతో మరణించడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

# ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డ యువకుడు

వరంగల్, ఫిబ్రవరి 15(జర్నలిస్ట్ వార్త): వరంగల్ నగరంలోని కాశీబుగ్గలో విషాదం నెలకొంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కాశిబుగ్గ సమీపంలోని రాములవారి వీధిలో నివాసముంటున్న మడిపల్లి లక్ష్మి నాగరాజు దంపతుల కుమారుడు సాత్విక్ (13) గురువారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. అది గమనించిన కుటుంబ సభ్యులు, బంధువులు సాత్విక్ ను వెంటనే వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ కి తరలించారు. అప్పటికే బాలుడు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని ఎంజీఎం మార్చురీకి తరలించారు. కుమారుని కోల్పోయిన మడిపల్లి లక్ష్మి నాగరాజు దంపతులు దుఃఖసాగరంలో మునిగిపోయారు. ఆ దంపతులకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఇందులో సాత్విక్ చిన్నవాడని చెబుతున్నారు. సాత్విక్ కాశీబుగ్గ గుడి సమీపంలోని నరేంద్ర నగర్ హైస్కూల్ లో 8వ తరగతి చదువుతున్నాడని తెలుపుతున్నారు. ప్రతీ రోజు ఉదయం, సాయంత్రం కాశీబుగ్గ ఓసిటీ ప్రాంతాల్లోని పూల దుకాణాల్లో పూలు అమ్ముతూ కుటుంబానికి ఆర్థికంగా చేదోడు, వాదోడుగా ఉండేవాడని చెబుతున్నారు. చిన్నప్పటి నుంచే సాత్విక్ చాలా చురుకుగా ఉండేవాడని, తాను ఇక లేరన్న వాస్తవాన్ని కాలనీవాసులు జీర్ణించుకోలేక పోతున్నారు.

# ల్యాండ్ పూలింగ్ రద్దు చేయాలి

- అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే కె.ఆర్



వర్ధన్నపేట, ఫిబ్రవరి 15(జర్నలిస్ట్ వార్త): ఐనవోలు మండల పెరుమాండ్ల గూడెం గ్రామ రైతులు ల్యాండ్ పూలింగ్ కారణంగా ఆందోళన చెందుతున్నారు. ల్యాండ్ పూలింగ్ జీవోను రద్దు చేయాలని కోరుతూ గురువారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అసెంబ్లీ సమావేశంలో ప్రస్తావించారు. వ్యవసాయం మాత్రమే నమ్ముకుని జీవనం సాగిస్తున్న రైతుల భూములకు ఏర్పాటు చేసిన ల్యాండ్ పూలింగ్ జీవోను రద్దు చేసి వారికి విముక్తి కల్పించాలని మాట్లాడారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన తరువాత మొదటిసారిగా అసెంబ్లీలో మాట్లాడుతూ ముందుస్తుగా సీఎం రేవంత్ రెడ్డి, స్పీకర్ ప్రసాద్ లకు, నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వర్ధన్నపేట నియోజకవర్గంలోని విలీన గ్రామాల అభివృద్ధి కోసం గత ప్రభుత్వ నాయకులు అక్రమంగా రైతులను కొట్టి, హింసించి, ల్యాండ్ పూలింగ్ చేసిన జీవో రద్దు చేయాలని కోరుతున్నారు. రైతులకు చాలా అన్యాయం జరుగుతుందని అసెంబ్లీలో ప్రస్తావన తీసుకురావడం బాధిత వర్గాల వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మేడారం జాతం ప్లాస్టిక్ ఫ్రీ జాతరగా నిర్వహించాలి

- పంచాయతీ రాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క




తాడ్వాయి, ఫిబ్రవరి 15(జర్నలిస్ట్ వార్త): మేడారం హరిత హోటల్ సమావేశం మందిరంలో ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆధ్వర్యంలో గురువారం పారిశుధ్య నిర్వహణ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి అనసూయ సీతక్క, పంచాయితీ రాజ్ కమిషనర్ అనిత రామచంద్రన్ హాజరైనారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మేడారం జాతర ప్లాస్టిక్ ఫ్రీ జాతరగా నిర్వహించాలని అధికారులకు సూచన చేశారు. జాతర సమయం దగ్గర పడుతున్న తరుణంలో భక్తుల తాకిడి రోజురోజుకి పెరుగుతుందన్నారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. భక్తులకు ముఖ్యంగా త్రాగునీరు అందించాలని అన్నారు. జాతర ముగిసిన అనంతరం ముమ్మరంగా పారిశుధ్య పనులు కొనసాగించాలని అన్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన పంచాయితీ రాజ్ కమిషనర్ మాట్లాడుతూ జాతరలో విధులు నిర్వర్తించే అధికారులు చిత్తశుద్ధితో సేవలు అందించాలన్నారు. అమ్మవార్ల గద్దెల ప్రాంగణంలో భక్తులు సమర్పిస్తున్న బెల్లం, కొబ్బరికాయలు శుభ్రం చేయాలని సూచించారు. జంపన్న వాగు సమీపంలో భక్తుల తలనీలాలు సమర్పించే చోటును శుభ్రం చేయాలని అన్నారు. పారిశుద్ధ్య సిబ్బంది మిషనరీ యంత్రాల ద్వారా నిరంతరం విధులు నిర్వహించాలని ఆదేశించారు.

# అవయవదానం మరొకరికి ప్రాణదానం

– సదాసాయ ఫౌండేషన్ అధ్యక్షులు శ్రావణ్ కుమార్



భూపాలపల్లి, ఫిబ్రవరి 15(జర్నలిస్ట్ వార్త): జిల్లా కేంద్రంలోని వైద్య కళాశాలలో విద్యార్థ లకుఅవయ వదానంపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. సదాసాయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ అవయవదా నం మరొకరికి ప్రాణదా నం అన్నారు. అవయవదానం వల్ల మరొకరికి ప్రాణదానం చేసే అవకాశం అదృష్టమని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగానే భూపాలపల్లి వైద్య కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరిని అవయవదానంపై చైతన్యపరచాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. ప్రమాదాలు సంభవించి అత్యవసర ఆపత్కాల సమయంలో అవయవదానం ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించి ప్రజలను చైతన్యవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జీవన్ దాన్ ట్రస్ట్ సీనియర్ ట్రాన్స్ ప్లాంట్ కోఆర్డినేటర్ డాక్టర్ భానుచందర్, కార్యదర్శి భీష్మాచారి, జనరల్ సెక్రెటరీ లింగమూర్తి, వైద్య కళాశాల ప్రిన్సిపల్ రాజ్ దేవుడే, భూపాలపల్లి జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కోడూరు నవీన్ కుమార్, వైద్య కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మేడారం జాతరకు పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం



-మేడారం ట్రస్ట్ బోర్డు నూతన కమిటీతో సమ్మక్క సారలమ్మ వన దేవతలను మంత్రి సీతక్క దర్శించుకున్నారు. నూతనంగా ఏర్పడిన మేడారం ట్రస్ట్ బోర్డు కమిటీ ప్రమాణస్వీకారం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క హాజరైనారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ మేడారం జాతరకు వచ్చే భక్తులకు అసౌకర్యాలు కలగకుండా పూర్తి ఏర్పాట్లు రాష్ట్ర ప్రభుత్వం చేసిందని తెలిపారు.గత నెలరోజులుగా భక్తులు లక్షలాదిగా తల్లులను దర్శించుకోవడానికి తరలి వస్తున్నారు. జాతర సమీపిస్తున్న ఈ నేపథ్యంలో మా అధికారులు అన్ని విధాలుగా సిద్ధంగా ఉన్నారు. నూతన కమిటీ చైర్మన్, డైరెక్టర్లు అందరినీ సమన్వయం చేసుకొని జాతర విజయవంతం చేయాలని చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన ఆర్రెం లచ్చు పటేల్, డైరెక్టర్లకు రాష్ట్ర మంత్రి వర్యులు డాక్టర్ సీతక్క శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధ బోయిన జగ్గారావు తో పాటు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ గారు మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మేడారం వెళ్లే భక్తులకు ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా ఏర్పాట్లు

మేడారం, ఫిబ్రవరి 15 (జర్నలిస్ట్ వార్త): హనుమకొండ లోని సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో పోలీసు, జిడబ్ల్యు ఎంసీ అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సెంట్రల్ జోన్ డిసిపి అబ్దుల్ బారీ, ట్రైనీ ఐపీఎస్ పండరీ చేతన్ లతో కలిసి రాధిక గుప్తా పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు. మేడారం జాతరకు వెళ్లే భక్తులకు నగరంలో ట్రాఫిక్ సమస్య కలుగకుండా ఏర్పాట్లు చేయాలని బల్దియా ఇన్చార్జి కమిషనర్ రాధిక గుప్తా అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో జరగబోయే మేడారం జాతరకు వెళ్లే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా విస్తృత ఏర్పాట్లు చేయాలని కోరారు. ప్రధానంగా తాత్కాలిక బస్ స్టాండ్ ల వద్ద తగినంత లైటింగ్ తో పాటు సిసి కెమెరాల ఏర్పాటు ఉండాలన్నారు. మహా నగర పరిధిలోని రోడ్లపై గుంతలు లేకుండా వెంటనే మరమ్మతులు చేయాలన్నారు., డ్రైన్స్ లకు కవర్ చేయాలని, పారిశుధ్య నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణకు సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని అన్నారు.ఈ సమావేశంలో ట్రైనీ ఐపీఎస్ పండరి చేతన్, ఆర్టీఓ రమేష్, ట్రాఫిక్ ఏసీపీ భోజరాజు, ఇన్స్ పెక్టర్లు సుజాత, శ్రీధర్, సీతా రెడ్డి, బల్దియ డిసిపి ప్రకాష్ రెడ్డి, ఈఈ సంజయ్ కుమార్, ఏసీపీలు ఖలీల్, శ్రీనివాస్ రెడ్డి, డీఈలు రవికుమార్, రవి కిరణ్ ఏఈ హరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో అత్యవసర సేవలపై దృష్టి సారించాలి

- ప్రత్యేక అధికారి తహశీల్దార్ విజయ్ సాగర్



వర్ధన్నపేట, ఫిబ్రవరి 15(జర్నలిస్ట్ వార్త): వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామ పంచాయితీ కార్యాలయంలో గురువారం ప్రత్యేక అధికారి తహిసిల్దార్ విజయ్ సాగర్ ఆధ్వర్యంలో గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు రానున్న వేసవి కాలంలో తాగునీటి సమస్య తలెత్తకుండా తక్షణ చర్యలు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. గ్రామంలోని పురవీధులలో పరిశుభ్రత పనులు పాటించాలన్నారు. దోమల నివారణకు చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామ పరిధిలో అక్రమ కట్టడాలను నిరోధించాలన్నారు. గ్రామంలో నివసిస్తున్న ప్రజలకు సంబంధిత అత్యవసర అవసరాలపై ప్రత్యేక దృష్టిపెట్టి అమూల్యమైన సేవలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాస్, కార్యదర్శి రామారావు, గ్రామ ప్రముఖులు పోశాల వెంకన్న, ఎద్దు సత్యనారాయణ, ఏఎన్ఎంలు సరోజ, రమాదేవి, అంగన్వాడి టీచర్లు, ఆశ కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యసభ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన వద్దిరాజు రవిచంద్ర

- అభినందించిన ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



ఘనపూర్, ఫిబ్రవరి 15(జర్నలిస్ట్ వార్త): రాజ్యసభ బీఆర్ఎస్ అభ్యర్థిగా వద్దిరాజు రవిచంద్ర నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. గురువారం అసెంబ్లీలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి వద్దిరాజు రవిచంద్ర నామినేషన్ పత్రాలు అందజేశారు.

ఈ సందర్భంగా మాజీ ఉప ముఖ్యమంత్రి, ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆయనకు పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలిపారు. వారి వెంట సహచర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బిఆర్ఎస్ నాయకుల పరామర్శ



రాయపర్తి, ఫిబ్రవరి 15(జర్నలిస్ట్ వార్త): రాయపర్తి మండల కేంద్రానికి చెందిన పోగులకొండ సోమక్క ఇటీవల అనా రోగ్యంతో మృతి చెందారు. గురువారం సమాచారం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు బాధిత కుటుంబ సభ్యులైన బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు పోగులకొండ వేణు లను పరామర్శిం చారు. పరామర్శలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మునావత్ నర్సింహ నాయక్, జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, మండల రైతు బంధు అధ్యక్షులు ఆకుల సురేందర్ రావు, రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య తదితరులు ఉన్నారు.

# పోగొట్టుకున్న సెల్ ఫోన్ బాధితుడికి అందించిన ఎస్సై ప్రవీణ్ కుమార్



వర్ధన్నపేట, ఫిబ్రవరి 15(జర్నలిస్ట్ వార్త): అజాగ్రత్తతో పోగొట్టుకున్న సెల్ ఫోన్ గురువారం వర్ధన్నపేట ఎస్సై ప్రవీణ్ కుమార్ బాధితునికి అప్పగించారు. వారు తెలిపిన వివరాల మేరకు వర్ధన్నపేట మండలం రామవరం గ్రామానికి చెందిన సిహెచ్ మధు ఆర్టీసీ బస్సులో వరంగల్ వెళుతుండగా సెల్ ఫోన్ పోగొట్టుకున్నారు. తన అజాగ్రత్త కారణంగా 18 వేల విలువగల సెల్ ఫోన్ పోయిందని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. బాధితుని ఫిర్యాదు మేరకు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి బాధితుడికి సెల్ ఫోన్ అప్పగించినట్లు తెలిపారు.

# కలెక్టర్ భవేశ్ మిశ్రాను కలిసిన మున్సిపల్ కమిషనర్




భూపాలపల్లి, ఫిబ్రవరి 15(జర్నలిస్ట్ వార్త): భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రాను గురువారం నూతన మున్సిపల్ కమిషనర్ టి.రాజేశ్వర్ పుష్పగుచ్చం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భూపాలపల్లి నూతన మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన వారిని కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట సిబ్బంది తదితరులు ఉన్నారు.

# సంపాదకీయం

## ప్రేమ పోరాటాలు ఇంకెన్నాళ్లు?

ఆర్థిక సంస్కరణల అనంతరం ప్రపంచం ఒక గ్రామంగా మారింది. ఫలితంగా భారతీయ సమాజం అనేక మార్పులను స్వీకరించింది. కానీ ఒక్క ప్రేమికుల విషయంలోనే మన సమాజ నైజం మారలేదు. దీనికి కారణం పాతుకుపోయిన కుల వ్యవస్థ. ఇది కేవలం మన దేశంలో మాత్రమే ఉంది. ఏ కులంలో పుట్టినవాడు ఆ కులంలోనే వివాహం చేసుకోవాలి. ఈ దుర్మార్గం ఒక్క మన దేశంలోనే ఉంది. అక్షరాస్యులు, నిరక్షరాస్యులు అని తేడా లేకుండా మనుస్మృతి మానసిక చట్టాలను అమలు చేస్తున్నారు. దీంతో కులం భారతదేశంలో క్యాన్సర్ కంటే ప్రమాదకరమైన జబ్బుగా మారింది. కులం కట్టుబాట్లను తొలగించడానికి దేశంలో అనేక ఆలోచనలు, ప్రణాళికలు రూపొందించబడ్డాయి. కుల నిర్మూలన జరగాలని కలలుకన్న వారి ఆశయాలు నేటికీ నెరవేరలేదు. జ్యోతిబా పూలే, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, కమ్యూనిస్టులు, నాస్తికవాదులు?కుల నిర్మూలనకు అనేక త్యాగాలు చేశారు. కుల వ్యవస్థ కొనసాగింపు వివాహ వ్యవస్థలోనే దాగి ఉందని గ్రహించారు. కుల నిర్మూలన జరగాలని



భారత రాజ్యాంగం నిర్దేశిరచుకున్నది. కుల నిర్మూలనకు కులాంతర వివాహాలు ఓ మెట్టులాగా ఉంటాయని భావించింది. కులాంతర వివాహాలను చేసుకున్న వారిని ప్రోత్సహిస్తూ ప్రభుత్వం కొన్ని పారితోషకాలు కూడా ఇస్తున్నది. అందుకే ఆ రోజుల్లోనే జ్యోతిబా పూలే పూజారి లేని అభ్యుదయ వివాహాలను పూలదండలు మార్చడం ద్వారా జరిపించారు. వారి అడుగుజాడల్లో నేటి పౌర సమాజం అభ్యుదయ వివాహాలను ప్రోత్సహించే సామాజిక బాధ్యతను గుర్తించాల్సిన అవసరం ఉంది. వివాహానికి 21 ఏళ్లు నిండిన యువకుడు, 18 ఏళ్లు నిండిన యువతి ఉంటే చాలు. కులమేదైనా, మతమేదైనా, ప్రాంతమేదైనా, భాష వేరైనా, దేశం వేరైనా ప్రేమించుకొని జీవిత భాగస్వాములుగా వుండే హక్కును రాజ్యాంగం కల్పించింది. వివాహానికి ముందు చూడాల్సింది కులం, మతం కాదు. ఆస్తులు అంతస్తులు అంతకన్నా కాదు. కట్నాలు, డబ్బులు అవసరమే లేదు, గుణం గొప్పదై ఉండాలి. మతం కంటే మానవత్వం ఉండాలి. మల్లె పువ్వు లాంటి మనసు, కష్టసుఖాల్లో ఒకరికొకరు కంటికి రెప్పలా కాపాడుకోగలరా అనే ఆత్మవిశ్వాసం ఉండాలి. జీవిత కాలం కలిసి ఉండడానికి జీవనోపాధి తప్పనిసరి. రెండు మనసులు కలిసి మానసిక ఐక్యత సాధించిన వ్యక్తులు కేవలం కులం కారణంగా దూరం కాకూడదు. పరస్పరం చర్చించుకుని వాటిపై అంగీకారం కుదిరితే ఆదర్శ వివాహం చేసుకోవడానికి అభ్యంతరం ఉండకూడదు. ఏ అర్హతలు లేకపోయినా పర్వాలేదు కానీ, మా కులం వాడైతే చాలు. అది బాల్యవివాహమైనా లక్షల రూపాయల కట్నాలు పోసైనా, మా కులం వాడికే ఇచ్చి వివాహం చేస్తాను. మా కులం కానీవాడిని ప్రేమిస్తే ఊరుకోం, అవసరమైతే కన్నబిడ్డనైనా కడతేరుస్తాం అనే వారున్న సమాజమిది. తమ కూతురు తక్కువ కులం వాడిని ప్రేమించి పెళ్లి చేసుకున్నదని, తన అల్లుడిని సుపారీ ఇచ్చి నరికి చంపుతున్నటువంటి ఉదంతాలను కళ్లారా చూస్తున్నాం. ప్రేమికులపై ఎందుకింత కుల, మత విద్వేషాలు? నేడు దేశంలో కుల దురహంకార హత్యలు పెరిగిపోయాయి. ఆధిపత్య కులరక్కసి విషపు నాగులాగా బసలు కొడుతున్నప్పుడు కుల దురహంకార హత్యలు పెచ్చరిల్లుతున్నాయి. సమాజాభివృద్ధిని కాంక్షించే సామాజిక ప్రజా సంఘాలు, కమ్యూనిస్టు పార్టీలు అభ్యుదయ వివాహాలకు అండగా నిలుస్తున్నప్పటికీ మెజారిటీ సమాజం మనువాద కుల సంస్కృతి అడ్డుగోడల్ని ఛేదించలేకపోతున్నది. ఇది మారాల్సిన అవసరం ఉన్నది.

రాజకీయ పార్టీలు కూడా సామాజిక బాధ్యతతో వ్యవహరించాలి. ప్రేమించుకున్న వారిని చేరదీసి ఆదర్శ వివాహాలను జరిపించాలి. కుల, మతాంతర పెళ్లిళ్లను ప్రోత్సహించడం కోసం ఎన్నికల మ్యానిఫెస్టోలో చేర్చాలి. కుల దురహంకారుల పంచన చేరి ప్రేమికులను దూరం చేయరాదు. కుల దురహంకార హత్యలు, దాడుల తర్వాత ప్రేమికులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పోలీస్ స్టేషన్లకు వెళ్లి తమకు రక్షణ కల్పించాలని దరఖాస్తులు పెట్టుకుంటున్నారు. వారికి రక్షణ కల్పించాలి. వారి అర్హతను బట్టి ప్రభుత్వ ఉద్యోగాలలో ప్రాధాన్యతనివ్వాలి. ఇంటి స్థలం ఇచ్చి ఇల్లునిర్మించి ఇవ్వాలి. వారి పిల్లల చదువులకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి. అనేక జీవోలు ఉన్నప్పటికీ అవేవీ అమలుకు నోచుకోవటం లేదు. రాజస్థాన్ ప్రభుత్వం కులాంతర వివాహితుల ప్రత్యేక రక్షణ చట్టం చేస్తూ అసెంబ్లీ తీర్మానించింది. మన తెలుగు రాష్ట్రాలలోనూ అసెంబ్లీ చట్టం చేయాలి. పోలీసు వైఖరిలో కూడా తీవ్రమైన మార్పులు రావాల్సి ఉంది. కేవలం వయసు మాత్రమే గీటురాయిగా పరిగణించి అలాంటి వివాహాలను పోలీస్ స్టేషన్‌లోనే జరిపించి పూర్తిస్థాయిలో రక్షణ కల్పించాలి. దాడులకు, దౌర్జన్యాలకు చోటు లేకుండా కుల దురహంకార హత్యలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. సమాజ అభ్యుదయం కాంక్షించే అన్ని రాజకీయ పార్టీలు వారి పార్టీలో ప్రతి ఏటా ఎన్ని కులాంతర వివాహాలు జరిపించారో శ్వేతపత్రం విడుదల చేయాలి. అభ్యుదయ వివాహాలు మన దేశ భవిష్యత్తుకు దోహదం చేస్తాయి. కులరహిత భారత్‌గా రూపుదిద్దుకోవటానికి మొట్టమొదటి మెట్టుగా ఉంటాయి. కులాంతర వివాహం చేసుకున్న దంపతులకు అండగా నిలవాల్సిన బాధ్యత ప్రభుత్వంపైన, పౌర సమాజంపైనా ఉంది.

## పోలీస్ కమిషనర్‌ను కలిసిన ఏసిపి అధికారులు



వరంగల్, ఫిబ్రవరి 15(జర్నలిస్ట్ వార్త): వరంగల్ కమిషనరేట్ పరిధిలో ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా వివిధ డివిజన్లలో బాధ్యతలు చేపట్టిన ఏసిపి అధికారులు గురువారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూకి పుష్పగుచ్ఛం అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతీ అధికారి ప్రజల పట్ల నిబద్ధతతో పనిచేయాలన్నారు. పోలీసుల సహాయాన్ని కోరి ఆశ్రయించిన బాధితులకు ప్రాథమిక సేవలు అందించాలన్నారు. నిరంతరం తమ పరిధిలో విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది పని తీరుపై పర్యవేక్షణ అవసరమన్నారు. విధి నిర్వహణలో భాగంగా పోలీసులను ఆశ్రయించే బాధితుల పట్ల ఎలాంటి భేదాభిప్రాయాలు ఉండకూడదని సలహాలు, సూచనలు అందించి, వివిధ డివిజన్లలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన వారిని అభినందించారు. సీపీని కలిసిన వారిలో కాజీపేట, నర్సంపేట, జనగాం, వర్ధన్నపేట, మామూనూర్ ఏసిపిలు తిరుమల్, కిరణ్ కుమార్, దామోదర్ రెడ్డి, నర్సయ్య, సతీష్ బాబు వున్నారు.

కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ...

వివిధ జిల్లాల నుంచి జాతర విధులకు వచ్చే ఉద్యోగులు తప్పనిసరిగా 19వ తేదీన సంబంధిత జోనల్ అధికారులకు రిపోర్ట్ చేయాలన్నారు. జాతరలో పారిశుధ్య పనులు చేయడం కోసం 10 సెక్టార్లు, 60 సబ్ సెక్టార్లుగా విభజించడం జరిగిందన్నారు. డిపిఓ, డిఎల్పిఓల ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు జరుగుతాయని చెప్పారు. ఫీల్డ్ లో ఏమైనా సమస్యలు ఎదురైతే వెంటనే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు.

అదనపు కలెక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ...

అధికారులకు కేటాయించిన జోన్ లలో విధులు నిర్వహించాలని అన్నారు. ప్రతీ జోన్ కు ఎంపిఓ స్థాయి అధికారిని కేటాయించడం జరిగిందన్నారు. జాతర సమయంలో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శబరిష్ , డిపిఓలు, డిఎల్పిఓలు, వివిధ జిల్లాల జోనల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గిన్నిస్‌లో యాదాద్రి జిల్లా వాసి ఘనత

యాదాద్రి, ఫిబ్రవరి 15 పట్టుదలతో అనేక సాహస విన్యాసాలు చేస్తున్న గ్రామీణ వాసి ఏకంగా నాలుగు గిన్నిస్ వరల్డ్ రికార్డులను సొంతం చేసుకొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రానికి చెందిన పనికెర క్రాంతి(36) ఫిబ్రవరి 2 నుంచి 6 వరకు ఇటలీలోని మిలాన్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో రికార్డు సృష్టించారు. 8న న్యాయనిర్ణేతలు నాలుగు గిన్నిస్ వరల్డ్ రికార్డుల్లో విజయం సాధించినట్లు ప్రకటించి, ధ్రువపత్రాలను అందజేశారు. తిరుగుతున్న 35 టేబుల్ ఫ్యాన్లను 60 సెకన్లలో నాలుకతో ఆపడం గత రికార్డు కాగా క్రాంతి 57 ఫ్యాన్లు ఆపారు. గొంతులో కత్తులు దింపుకొని 1,696 కిలోల బరువును 5 మీటర్ల దూరం లాగడం ఇప్పటిదాకా ఉన్న రికార్డు కాగా క్రాంతి 1,944 కిలోల బరువును లాగి దానిని అధిగమించారు. 360 డిగ్రీల సెల్సియస్ వేడిలో మరుగుతున్న నూనెలో 12 చికెన్ ముక్కలను చేతితో బయటకు తీయడం ఇప్పటిదాకా ఉన్న రికార్డు. క్రాంతి అలా 17 చికెన్ ముక్కలను బయటకు తీశారు. ముక్కులో నాలుగు అంగుళాల మేకులు దించుకునే అంశంలో ఇప్పటిదాకా ఎలాంటి రికార్డూ లేదు. క్రాంతి 60 సెకన్లలో తన ముక్కు లోపలికి నాలుగు అంగుళాల 22 ఇనుప మేకులను రక్తపు చుక్క రాకుండా సుత్తితో కొట్టి లోపలికి దించుకొని రికార్డు సృష్టించారు. 'గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించాలన్న తపన నాకు ఎప్పటి నుంచో ఉంది.' అని క్రాంతి తెలిపారు.

## హత్య చేసి యూట్యూబ్ లో చూసి తప్పించుకునే ప్లాన్ ?

వరంగల్, ఫిబ్రవరి 15 రెండు నెలల కిందట కాజీపేట రహమత్‌నగర్‌లో జరిగిన వృద్ధురాలు కన్నె విజయ (68) హత్యోదంతాన్ని పోలీసులు ఛేదించినట్లు తెలిసింది. హత్య కేసు నిందితులను గుర్తించినట్లు సమాచారం.

స్థానికంగా నివాసం ఉంటున్న మహిళనే కన్నె విజయను హత్య చేసి, ఆధారాలు లభించకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిసింది. యూట్యూబ్‌లో చూసి ఆధారాలు లభించకుండా చేసినట్లు విశ్వసనీయంగా తెలిసింది.

నిందితురాలి ఇంట్లో గుర్తించిన రక్తపు మరకల ఆధారంగా పోలీసులు కేసు ఛేదించినట్లు సమాచారం. వివరాల్లోకి వెళితే.. గతేడాది డిసెంబరు 15న రహమత్‌నగర్‌కు చెందిన కన్నె విజయ హత్యకు గురైంది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులకు ఎలాంటి ఆధారాలు లభ్యం కాకపోవడంతో దర్యాప్తు సవాల్‌గా మారింది.

## అంతరిక్షంలో రష్యా అణ్వాయుధాలు..

**అమెరికా ఆందోళన**



న్యూయార్క్: అంతరిక్షంలో అణ్వాయుధాలను మోహరించేందుకు రష్యా ప్లాన్ చేస్తున్నట్లు అమెరికా పేర్కొన్నది. జాతీయ భద్రతకు ఇది తీవ్ర విఘాతంగా మారే అవకాశాలు ఉన్నట్లు అమెరికా తెలిపింది.న్యూ యార్క్ టైమ్స్‌లో దీనికి సంబంధించిన కథనం వచ్చింది. అమెరికా శాటిలైట్ వ్యవస్థను రష్యా అంతరిక్ష అణ్వా యుధం ప్రమాదంలో నెట్టివేస్తుందని ఆరోపణలు వస్తున్నాయి. దీనిపై ఇంటెలిజెన్స్ అధికారులు నివేదికను తయారుచేశారు. అయితే ప్రస్తుత దశలో అంతరిక్ష ఆయుధాన్ని ఢీకొనే వ్యవస్థ తమ వద్ద లేదని అమెరికా అంటోంది.రష్యా ఆయుధం వల్ల అంతరిక్షంలోని కమ్యూనికేషన్, నిఘా వ్యవస్థ ధ్వంసం అయ్యే అవకాశాలు ఉన్నట్లు రిపోర్టులో తెలిపారు. 1967లో కుదిరిన ఒటర్ స్పేస్ ట్రీటీని రష్యా ఉల్లంఘిస్తుందా అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఆ ఒప్పందం ప్రకారం అన్ని రకాల అంతరిక్ష అణ్వాయుధాలపై నిషేధం ఉన్నది. నిజానికి అంతరిక్షంలో అణ్వాయుధాన్ని రష్యా మోహరిస్తుందో లేదో తెలియదు. కానీ అమెరికా ఇంటెలిజెన్స్ అధికారులు మాత్రం అధ్యక్షుడు బైడెన్‌కు రిపోర్టును చేరవేశారు. అయితే రష్యా ఆయుధం గురించి పూర్తి సమాచారాన్ని కాంగ్రెస్ సభ్యులకు తెలియజేయాలన్న వాదనలు వినిపిస్తున్నాయి.

**మహాలక్ష్మి దెబ్బకు మారుతున్న**

## సిటీ బస్సుల సీటింగ్



హైదరాబాద్, ఫిబ్రవరి 15 మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఒకప్పుడు రోజుకు 11లక్షల మంది ప్రయాణిస్తే.. ఇప్పుడు 18–20లక్షల వరకూ పెరిగారు. ఉదయం, సాయంత్రం కార్యాలయాలు, కళాశాలల సమయంలో సిటీ బస్సులు కిక్కిరిసిపోతున్నాయి. సోమ, బుధవారం మరింత రద్దీగా మారిపోతున్నాయి. ఈ పరిస్థితుల్లో బస్సు నిండా సీట్లుంటే ఎక్కువ మంది ప్రయాణించడానికి వెసులుబాటుగా ఉండడం లేదని ఆర్టీసీ గ్రేటర్ హైదరాబాద్ జోన్ భావించింది. కొన్ని సీట్లు తొలగిస్తే మరింత మందికి చోటు దొరికే అవకాశం ఉంటుంది. బస్సు మధ్యలో ఉన్న ఆరు సీట్లు తొలగించి.. అదేస్థానంలో ఇరువైపులా మెట్రో రైలు మాదిరి సీటింగ్ వ్యవస్థ ఏర్పాటుచేస్తే మధ్యలో ఎక్కువ మంది ప్రయాణించడానికి వెసులుబాటుగా ఉంటుందని ఆర్టీసీ యోచించింది. ప్రయోగాత్మకంగా కొన్ని మార్గాల్లోని బస్సుల సీటింగ్ మార్చింది. ఇక్కట్లు తగ్గించేందుకు.. సిటీ బస్సుల్లో ప్రస్తుతం 44 సీట్లున్నాయి. 63 మంది ప్రయాణిస్తే 100శాతం ఆక్యుపెన్సీగా ఆర్టీసీ భావిస్తోంది. మహాలక్ష్మి అమలైనప్పటి నుంచి మహిళా ప్రయాణికులు రెండింతలయ్యారు. ఈ పరిస్థితుల్లో బస్సు ఎక్కడం, దిగడం గగనంగా మారుతోంది. కండక్టర్ టికెట్లు జారీ చేయడమూ ఇబ్బందిగా మారింది. ఏ ఒక్కరికి జీరో టిక్కెట్ జారీ చేయకపోయినా.. వారిపై చర్యలుంటున్నాయి. ఈ సమస్యలకు పరిష్కారం సీటింగ్ వ్యవస్థను మార్చడమే అని ఆర్టీసీ అధికారులు భావిస్తున్నారు.

## వడ్డీలు కట్టేందుకు అప్పులు చేయక తప్పట్లేదు: భట్టి విక్రమార్క



హైదరాబాద్: ఆరు గ్యారంటీలకు బడ్జెట్‌లో రూ.53వేల కోట్లు కేటాయించామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఓటాన్ ఎకౌంట్ బడ్జెట్‌పై చర్చ సందర్భంగా అసెంబ్లీలో ఆయన సమాధానమిచ్చారు.రాష్ట్రంపై మొత్తం రూ.7.11లక్షల కోట్ల అప్పుల భారం ఉందన్నారు. ఇప్పటికే చేసిన అప్పులకు వడ్డీలు కట్టేందుకు మళ్లీ అప్పులు చేయక తప్పట్లేదన్నారు. ఎఫ్‌ఆర్‌బీఎం పరిధి మేరకు రుణాలు తీసుకుని ముందుకెళ్తామని స్పష్టం చేశారు.‘రైతుభరోసా కోసం బడ్జెట్‌లో రూ.15,075 కోట్లు, ఇందిరమ్మ ఇళ్ల కోసం రూ.7,740 కోట్లు కేటాయించాం. నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇళ్లు నిర్మిస్తాం. ‘గృహజ్యోతి’ కింద ఉచిత విద్యుత్ కోసం రూ.2418 కోట్లు, రూ.500కు గ్యాస్ సిలిండర్ కోసం రూ.723 కోట్లు, సాంఘిక సంక్షేమం కోసం రూ.5,815 కోట్లు, గిరిజన సంక్షేమం కోసం రూ.2,800 కోట్లు, పంచాయతీరాజ్‌శాఖ కోసం రూ.40వేల కోట్లు కేటాయించాం. బడ్జెట్, బడ్జెట్ యేతర రుణాలను ఎఫ్‌ఆర్‌బీఎం కింద చూస్తామని కేంద్రం చెప్పింది. సామాజిక సమానత్వంలో భాగంగా బడ్జెట్‌లో కేటాయింపులు చేశాం. తెలంగాణలో ఆర్థిక, సామాజిక అసమానతలు ఉన్నాయి. అసమానతలు తొలగించేందుకు కృషి చేశాం. గతంలో కేటాయింపులకు నిధులు అందని పరిస్థితి. పథకాలు, హామీల మేరకు వాస్తవ బడ్జెట్ రూపొందించాం. గతంలో ఏటా 20శాతం పెంచుకుంటూ పోయారు. గత ప్రభుత్వం వాస్తవాలకు దూరంగా బడ్జెట్ ప్రవేశ పెట్టింది.పదేళ్లుగా గ్రూప్–1 ఉద్యోగాల కోసం యువత ఎదురు చూశారు. టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేసి అదనపు సిబ్బందిని ఇచ్చాం. ఇప్పటికే రూ.40కోట్లు మంజూరు చేశాం. గ్రూప్–1లో 503 పోస్టులకు అదనంగా 64 పోస్టులు మంజూరు చేశాం. పోలీసు నియామక సంస్థ ద్వారా 13,444 పోస్టుల భర్తీ పూర్తి చేశాం

## చేతిలో చేయి వేసుకుని ఒకరి కళ్లలో ఒకరు చూసుకుంటూ.. కారుణ్య మరణం పొందిన డచ్ మాజీ ప్రధాని దంపతులు

డచ్, ఫిబ్రవరి 15: నెదర్లాండ్స్ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన మాజీ ప్రధాని డ్రైస్ వాన్ అగ్ట్ (93) ఆయన భార్య యూజినీ (93) కారుణ్య మరణాన్ని ఆశ్రయించారు.వృద్ధాప్య సమస్యలతోపాటు దీర్ఘకాలంగా వేధిస్తున్న అనారోగ్యం కారణంగా వీరు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. దంపతు ఇద్దరూ చేతిలో చేయి వేసుకుని తమ స్వస్థలం అయిన నిజ్మెగన్‌లో తనువు చాలించారు. ఈ మేరకు వారు ఫిబ్రవరి 5న ప్రాణాలు విడిచినట్లు డ్రైస్ స్థాపించిన మానవ హక్కుల సంస్థ ‘ది రైట్స్ ఫోరమ్’ మీడియాకు వెల్లడించింది. 1977 నుంచి 1982 వరకు డ్రైస్ వాన్ అగ్ట్ నెదర్లాండ్స్ ప్రధాన మంత్రిగా పనిచేశారు. క్రిస్టియన్ డెమోక్రటిక్ అప్పీల్ పార్టీ తరపున తొలి ప్రధానిగా వచ్చిన ఆయన విశేష సేవలు అందించారు. 2009లో పాలస్తీనియన్ల హక్కుల కోసం ‘ది రైట్స్ ఫోరమ్’ అనే సంస్థను స్థాపించారు. ప్రధానిగా అతని పదవి అనంతరం కూడా నెదర్లాండ్స్ రాజకీయాల్లో నిబద్ధతతో కొనసాగారు.ఇక డ్రైస్ వాన్ 2019లో బ్రెయిన్ హేమరేజ్ బారినపడ్డారు. సుదీర్ఘకాలంగా చికిత్స తీసుకుంటున్నా.. వ్యాధి నుంచి పూర్తిగా కోలుకోలేకపోయారు. ఆయన భార్య యూజినీ కూడా అనారోగ్యానికి గురయ్యారు. అనారోగ్య సమస్యలతో సతమతమ వుతున్న ఈ జంట కారుణ్య మరణానికి సిద్ధమయ్యారు. 70 ఏళ్లకుపైగా సాగిన వీరి దాంపత్య జీవితానికి గుర్తుగా ఒకరి చేతిని మరొకరు పట్టుకుని, ఒకరి కళ్లలోకి ఒకరు చూసుకుంటూ ప్రాణాలు వదిలారు. డ్రైస్ వాన్, ఆయన భార్య ఇద్దరి వయసు 93 యేళ్లే. వాన్ అగ్ట్, అతని భార్య అంత్యక్రియలు ప్రైవేట్‌గా జరిగాయి.



కాగా నెదర్లాండ్‌లో కారుణ్య మరణం 2002లో చట్టబద్ధమైంది. ఆ దేశంలో 6 షరతులతో దీన్ని అమలు చేస్తున్నారు. కారుణ్య మరణం కోరుకునేవారు భరించలేని బాధలు, అనారోగ్య సమస్యల వంటి వాటి నుంచి ఉపశమనం పొందలేకపోవడం.. వంటివి ఆ కారణాల్లో ఉన్నాయి. బలమైన కారణం చూపి అనుమతి పొందిన వారికి వైద్యులు విషపూరిత ఇంజెక్షన్ ఇవ్వడం ద్వారా లోకం నుంచి నిష్క్రమిస్తారు. ఆ దేశంలో కారుణ్య మరణం చట్టమైన తర్వాత ఈ విధమైన మరణాల సంఖ్య పెరిగినట్లు ఓ అధికారి వెల్లడించారు. 2021లో 16 జంటలు దీని ద్వారా ప్రాణాలు కోల్పోయారు. 2022లో ఏకంగా 29 మంది మరణించారు.



# బయోపిక్ లో సాయిపల్లవి..!

టాకీస్: హీరోయిన్ సాయి పల్లవి గత ఏడాది పెద్దగా సినిమాలేవి చేయలేదు. ఈ ఏడాది మాత్రం వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉంది. ఇప్పటికే టాలీవుడ్ లో నాగ చైతన్యకు జోడీగా తండేల్ మూవీలో నటిస్తోంది. తాజాగా తమిళంలో శివ కార్తికేయన్ సినిమాలో హీరోయిన్ గా నటించేందుకు సిద్ధమైంది. కమల్ హాసన్ నిర్మిస్తున్న ఈ సినిమాకు రాజ్ కుమార్ పెరియసామి, స్టీఫెన్ రిక్టర్ లు దర్శకత్వం వహిస్తున్నారు. త్వరలో ఈ మూవీ షూటింగ్ ప్రారంభం కానుంది. అయితే ఈ సినిమా గురించి ఆసక్తికర ప్రచారం జరుగుతోంది.

దివంగత వీర జవాన్ మేజర్ ముకుంద్ వరదరాజన్ నిజ జీవిత చరిత్ర ఆధారంగా దీన్ని తెరకెక్కిస్తున్నారని సమాచారం. 2014 లో జమ్మూ కాశ్మీర్ లో ఉగ్రవాదులతో జరిగిన పోరాటంలో మేజర్ ముకుంద్ వీర మరణం పొందారు. ఈ సినిమా కోసం శివకార్తికేయన్ కసరత్తులు చేస్తున్నాడని సన్నిహితులు మాట్లాడుకుంటున్నారు.

అయితే ఈ సినిమా నిజంగానే మేజర్ ముకుంద్ జీవిత చరిత్ర ఆధారంగా రూపొందుతుందా అనేది స్పష్టత లేదు. దీనిపై మేకర్స్ అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు. బయోపిక్ అయినప్పటికీ కమర్షియల్ ఎలిమెంట్స్ తో, నిజ జీవిత యదార్థ సంఘటనలు తీసుకుని కల్పిత పాత్రలతో ఈ సినిమాని రూపొందించే విధంగా స్క్రిప్ట్ వర్క్ జరిగినట్లుగా సమాచారం.

## ఓటీటీ లోకి రాబోతున్న ఎమోషనల్ లవ్ స్టోరీ

మణికందన్, శ్రీ గౌరిప్రియ హీరోహీరోయిన్లుగా నటించిన లేటెస్ట్ మూవీ ట్రూ లవర్..ఈ చిత్రానికి ప్రభురామ్ వ్యాస్ దర్శకత్వం వహించాడు. తమిళంలో లవర్ పేరుతో ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ మూవీని తెలుగులో ట్రూ లవర్గా డైరెక్టర్ మారుతి మరియు బేబీ ప్రొడ్యూసర్ ఎస్కేఎన్ కలిసి రిలీజ్ చేశారు.యూత్ఫుల్ లవ్ ఎంటర్టైనర్గా దర్శకుడు ప్రభురామ్ వ్యాస్ ఈ మూవీని తెరకెక్కించాడు. కాలేజీ రోజుల నుంచి అరుణ్ (మణికందన్), దివ్య (శ్రీగౌరిప్రియ) ప్రేమించుకుంటారు. ప్రతి విషయంలో దివ్యను అనుమానిస్తుంటాడు అరుణ్. ఆమె మరొకరితో క్లోజ్గా మాట్లాడినా అస్సలు సహించలేడు. అరుణ్ ప్రవర్తనకు విసిగిపోయిన దివ్య అతడికి బ్రేకప్ చెప్పాలని ఎన్నో సార్లు అనుకుంటుంది. దివ్య తన ఫ్రెండ్స్తో కలిసి వెళ్లిన ఓ టూర్కు ఆమె వెంట అరుణ్ కూడా వెళతాడు..అక్కడ ఏం జరిగింది..




## ఓటీటీలోకి వచ్చేసిన షారుఖ్ ఖాన్ 'డంకీ'



పఠాన్, జవాన్ వంటి బ్లాక్ బస్టర్స్ తర్వాత బాలీవుడ్ కింగ్ ఖాన్ షారుఖ్ ఖాన్ నటించిన సినిమా 'డంకీ'. రాజ్కుమార్ హిరానీ తెరకెక్కించిన ఈ చిత్రం తాప్సీ పొన్ను హీరోయిన్గా నటించగా.. విక్కీ కౌశల్, బొమన్ ఇరానీ ప్రధాన పాత్రల్లో నటించారు. గతేడాదిలో ప్రభాస్ 'సలార్'కు పోటీగా డిసెంబర్ 21న డంకీ విడుదలైంది. భారీ అంచనాల మధ్య విడుదలైన డంకీ బాక్సాఫీస్ వద్ద పర్వాలేదు అనిపించినా.. పఠాన్, జవాన్ చిత్రాల రేంజ్లో మెప్పించలేకపోయింది. రూ. 470 కోట్ల కలెక్షన్స్ వద్ద డంకీ ఆగిపోయింది. అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఈ చిత్రం సైలెంట్గా ఓటీటీలోకి వచ్చేసింది. డంకీ సినిమా ప్రముఖ ఓటీటీ ప్లాట్ఫామ్ నెట్ఫ్లిక్స్లో స్ట్రీమింగ్ అవుతోంది. నిజానికి ఈ సినిమా జనవరిలోనే ఓటీటీలోకి రావాల్సి ఉంది. అయితే కొన్ని అనివార్య కారణాల వల్ల వాయిదా పడుతూ వచ్చింది. తాజాగా ఎలాంటి ముందుస్తు ప్రకటన లేకుండానే.. నెట్ఫ్లిక్స్ స్ట్రీమింగ్కు అందుబాటులోకి తెచ్చింది. గురువారం (ఫిబ్రవరి 15) అర్ధరాత్రి నుంచి డంకీ సినిమా స్ట్రీమింగ్కు అందుబాటులోకి వచ్చేసింది. స్ట్రీమింగ్కు వచ్చిన కొద్ది గంటల్లోనే నెట్ఫ్లిక్స్లో ట్రెండింగ్ మూవీస్ లిస్ట్లో ఈ సినిమా చేరడం విశేషం.నెట్ఫ్లిక్స్లో టాలీవుడ్ సినిమాలు సలార్, గుంటూరు కారం, హాయ్ నాన్న టాప్ టెన్లో కొనసాగుతున్నాయి. ఇప్పుడు డంకీ చిత్రం నెట్ఫ్లిక్స్లో ఎలాంటి సంచలనాలు క్రియేట్ చేస్తుందో చూడాలి. డంకీ సినిమా ప్రపంచవ్యాప్తంగా కేవలం హిందీలోనే విడుదల అయింది. ఇప్పుడు కూడా హిందీలోనే స్ట్రీమింగ్కు అందుబాటులోకి వచ్చేసింది. అయితే ఇంగ్లిష్ సబ్ టైటిల్స్తో ఆడియెన్స్ చూడొచ్చు.



# శ్రీలీల సూపర్ స్టిల్స్..!

టాకీస్: హీరోయిన్ శ్రీలీలకు ప్రస్తుతం టాలీవుడ్ లో మంచి ఫాలోయింగ్ ఉంది. టాప్ హీరోలతో నటిస్తూ.. అతి తక్కువ కాలంలోనే క్రేజీ హీరోయిన్ గా ఈ బ్యూటీ మారిపోయింది. అందం, నటన, అభినయం, డాన్స్ లతో ఇరగదీసే ఈ అమ్మడు.. వరుస సినిమాలతో దూసుకుపోతోంది. రీసెంట్ గా మహేశ్ బాబు హీరోగా వచ్చిన గుంటూరు కారంలో నటించి మంచి హిట్ అందుకుంది. ప్రస్తుతం గ్యాప్ లేకుండా షూటింగ్స్ కు హాజరవుతోంది శ్రీలీల. ఒకవైపు చేతి నిండా సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్న శ్రీలీల సోషల్ మీడియాలోనూ యాక్టివ్ గా ఉంటోంది. తనదైన శైలిలో ఫొటోషూట్స్ చేస్తూ.. ఫ్యాన్స్ ను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తోంది. రీసెంట్గా ఎల్లో శారీలో దిగిన ఫొటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా అవి కాస్త వైరల్ గా మారాయి. ప్రస్తుతం శ్రీలీల మూడు చిత్రాల్లో నటిస్తోంది. ఉస్తాద్ భగత్ సింగ్, వీడీ12, జూనియర్ వంటి సినిమాల్లో నటిస్తూ బిజీగా ఉంది. అల్లు అర్జున్ తో కూడా శ్రీలీల నటించే అవకాశం ఉన్నట్టు సమాచారం.



# ఉత్తరాది బాక్సాఫీస్ పై తెలుగు చిత్రాల దండయాత్ర

చిన్న గా ప్రేక్షకుల ముందుకు వచ్చిన హనుమాన్, జాతీయ స్థాయిలో సంచలనాలు నమోదు చేస్తోంది. పాన్ ఇండియా ఇమేజ్ ఉన్న టాప్ హీరోలు స్థాయిలో రేర్ రికార్డ్ను సెట్ చేసింది ఈ . దీంతో గతంలో ఇలాంటి రికార్డ్ క్రియేట్ చేసిన ల గురించి మాట్లాడుకుంటున్నారు ఫ్యాన్స్. సంక్రాంతి బరిలో బిగ్ కాంపిటీషన్లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన హనుమాన్. మా కు లాంగ్ రన్ ఉంటుందని దర్శకుడు ప్రశాంత్ వర్మ ముందు నుంచే చెప్పారు. చిన్న గా ప్రేక్షకుల ముందుకు వచ్చిన హనుమాన్, జాతీయ స్థాయిలో సంచలనాలు నమోదు చేస్తోంది. పాన్ ఇండియా ఇమేజ్ ఉన్న టాప్ హీరోలు స్థాయిలో రేర్ రికార్డ్ను సెట్ చేసింది ఈ . దీంతో గతంలో ఇలాంటి రికార్డ్ క్రియేట్ చేసిన ల గురించి మాట్లాడుకుంటున్నారు ఫ్యాన్స్. సంక్రాంతి బరిలో బిగ్ కాంపిటీషన్లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన హనుమాన్. మా కు లాంగ్ రన్ ఉంటుందని దర్శకుడు ప్రశాంత్ వర్మ ముందు నుంచే చెప్పారు. ఇప్పుడు ఆ మాటలను నిజం చేస్తూ అన్ బిలీవబుల్ రికార్డ్స్ క్రియేట్ చేస్తోంది ఈ ఫాంటసీ డ్రామా.పాన్ ఇండియా రేంజ్లో రిలీజ్ అయిన హనుమాన్ 30 రోజుల్లో 300 కోట్ల మార్క్ను క్రాస్ చేసింది. కేవలం హిందీలోనే 50 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. నార్త్ ఆడియన్స్కు కనెక్ట్ అయితే మన లకు ఏ రేంజ్ వసూళ్లు వస్తాయో మరోసారి ప్రూవ్ చేసింది హనుమాన్.బాహుబలి 2తో తెలుగు నార్త్లో సంచలనాలు నమోదు చేయటం మొదలైంది. బాహుబలి 2 బాలీవుడ్లో 50 కోట్ల మార్క్ను క్రాస్ చేసింది. ఆ తరువాత సాహో, సలార్, ఆదిపురుష్ లాంటి లతో ప్రభాస్, నార్త్ బాక్సాఫీస్లోనూ బాద్షాగా అవతరించారు. ట్రిపులార్ తో మరోసారి బాహుబలి 2 మ్యాజిక్ను రిపీట్ చేశారు రాజమౌళి. పుష్పరాజ్గా నార్త్ ఆడియన్స్ ముందుకు వచ్చిన అల్లు అర్జున్ కూడా సోలోగా రికార్డ్ వసూళ్లతో సత్తా చాటారు.

# "ఊరు పేరు భైరవకోన"

## రిలీజ్ కి తొలగిన అడ్డంకులు




సందీప్ కిషన్ హీరోగా వీఐ ఆనంద్ దర్శకత్వంలో తెరకెక్కిన "ఊరు పేరు భైరవకోన" సినిమా విడుదలను నిలుపుదల చేయాలని హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టులో విశాఖపట్నంకు చెందిన ప్రముఖ ఫిలిం డిస్ట్రిబ్యూటర్ బత్తుల సత్యనారాయణ (వైజాగ్ సతీష్) కేసు వేసిన సంగతి తెలిసిందే. అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్, ఎ.కె.ఎంటర్ టైన్మెంట్స్ అధినేతలు, ప్రముఖ నిర్మాతలు అనిల్ సుంకర, గరికపాటి కృష్ణ కిషోర్ తనను నమ్మించి మోసం చేశారని బత్తుల సత్యనారాయణ (సతీష్, వైజాగ్ ) అందులో పేర్కొన్నారు. ఆ మధ్య వచ్చిన "ఏజెంట్ సినిమా డిస్ట్రిబ్యూషన్ హక్కులు మూడు రాష్ట్రాలు అయిన తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటకలకు ఐదు సంవత్సరాల పాటు తనకు చెందిన గాయత్రి దేవి ఫిలిమ్స్ కు అందజేస్తామని అగ్రిమెంట్ నాకు రాసిచ్చి, తన వద్ద నుంచి 30 కోట్ల రూపాయలు తీసుకుని, అగ్రిమెంట్ ప్రకారం హక్కులు ఇవ్వకుండా వారు మోసగించారని పేర్కొన్నారు. మూడు రాష్ట్రాలకు కాకుండా కేవలం విశాఖపట్నం జిల్లా వరకు మాత్రమే హక్కులు ఇచ్చారని,
ఆ తర్వాత జరిగిన పరిణామాల నేపథ్యంలో తదుపరి సినిమా విడుదలకు ముందు నా డబ్బులు చెల్లిస్తామని, లెటర్ ఆఫ్ అండర్ టేకింగ్ ఇచ్చి కూడా వారు సమాధానం చెప్పడం లేదని అన్నారు. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో నేను న్యాయం కోసం కోర్టుకు ఎక్కానని చెప్పారు. తన డబ్బులు ఇచ్చేంతవరకు సినిమా విడుదల కాకుండా స్టే విధించాలని కోరుతూ హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టులో కేసు వేసిన నేపథ్యంలో గురువారం వాదనలు జరిగాయి. ఇరు వర్గాల వాదనలు విన్న కోర్టు న్యాయమూర్తి సినిమా మీద స్టే విధించే కేసును ఏప్రిల్ 12కి వేశారు. దీంతో ఇప్పటివరకు సినిమాకు ఉన్న అడ్డంకులు తొలగినట్టు అయింది.